## చలో హైదరాబాద్ సభను

# జయప్రదం చేయండి

**సేవాలాల్ బంజారా సంఘం జిల్లా అధ్యక్షుడు లావుడియా ప్రసాద్ నాయక్**



**కొత్తగూడెం, డిసెంబర్20(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజవర్గంలో కొత్తగూడెం మండల కేంద్రంలో సేవాలాల్ బంజారా సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు లావుడియా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ సేవాలాల్ బంజారా సంఘం పదోవ వార్షికోత్సవ మహాసభ చలో హైదరాబాద్ సభను విజయవంతము చేయలని, సంఘం ఏర్పడి పది సంవత్సరాలు పూర్తి చేసుకుంది అని దానిని పురస్కరించుకుని 22-12-2024 ఉదయం 9-30 గంటలకు వేదిక సుందరయ్య విజ్ఞాన్ భవన్ బాగ్ లింగంపల్లి హైదరాబాద్‌లో భారీ సభ నిర్వహించడం జరుగుతుంది కావున భద్రాది కొత్తగూడెం జిల్లా నుండి సేవాలాల్ బంజారా సంఘం జిల్లా కమిటీ మండల కమిటీలు మరియు గిరిజన గ్రామపంచాయితీ ప్రజలు గిరిజన విద్యార్థి నాయకులు గిరిజన తాండల నుండి నాయకులు తరిలి రావాలని మరియు గిరిజన మేధావులు భారీ సంఖ్యలో తరలిరావాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవలాల్ బంజారా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నునావత్ రాంబాబు నాయక్, రాష్ట్ర నాయకులు తేజావత్ రవికుమార్ నాయక్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు బోడా శ్రీనివాస్ నాయక్, పవన్ నాయక్, జిల్లా నాయకులు భూక్య కుమార్, బానోత్ లక్ష్మణ్ నాయక్, గణేష్ నాయక్, శ్రీను నాయక్, సేవాలాల్ సేన జిల్లా ఉపాధ్యాయుని బట్టు హుసేన్ నాయక్, సేవాలాల్ సేన సుజాత నగర్ మండల్ అధ్యక్షుడు ప్రసాద్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ భద్రత కల్పించాలంటూ నిరసన




**కొత్తగూడెం, డిసెంబర్20(కెరటం ప్రతినిధి)**

గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమం పాఠశాల కాంట్రాక్టు ఉపాధ్యాయ ఉమ్మడి ఖమ్మం జిల్లా - భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్, ఖమ్మం జిల్లా అధ్యక్షుడు బి.సక్రాం ఐటిడిఎ భద్రాచలం ఎదురుగా నిరవాధిక సమ్మెను భాగంగా భద్రాచలం బ్రిడ్జి దగ్గర నుండి ర్యాలీగా బయలుదేరి అంబేద్కర్ సెంటర్లో అంబేద్కర్‌కి విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా బయలుదేరి మార్కెట్ సెంటర్‌లో "మానవహారం" నిర్వహించడం జరిగింది. తరువాత ర్యాలీగా బయలుదేరి కాంట్రాక్టు ఉపాధ్యాయు చేపట్టిన ఐటిడిఎ ప్రాంగణం ఎదురుగా సమయ ప్రదేశాన్ని చేరుకొని నిరసన తెలపడం జరిగింది. నిరసన సమ్మెలో పాల్గొన్న కాంట్రాక్ట్ రెసిడెన్షియల్ ఉపాధ్యాయులకు మద్దతుగా వివిధ సంఘాల వారు మద్దతు తెలియజేయడం జరిగింది. వారిలో ఆదివాసి జాతీయ అభ్యుదయ నాయకుడు చందా లింగయ్య, టిటిటిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షులు ఇస్లావత లక్ష్మణ్ నాయక్, హతిరామ్, %బౌెఖ% రాష్ట్ర ప్రధాన కార్యదర్శి. జి.రాములు నాయక్, జిల్లా అధ్యక్షులు కారం సర్వేశ్వరరావు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మురళీమోహన్, కార్యదర్శి విజయ్, ఐటిడిఎ విభాగం బాలు, సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు సురేష్ నాయక్‌తదితరులు పాల్గొని సమ్మెకు మద్దతు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాది కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు పి శ్రీను, ఖమ్మం జిల్లా అధ్యక్షులు సక్రం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి జి రవికుమార్, రాష్ట్ర నాయకులు శివనాయక్, మహిళా అధ్యక్షురాలు పాంచాలి కమల, జిల్లా రాష్ట్ర నాయకులు, వీరన్న, రూప్లా, వెంకటేష్, రాజేష్, రవి, బాబురావు, కేసీఆర్, సరేష్ ,హరిరాం ,రాందాస్, మంగీలాల్, నిర్మల ,సునీత, వెంకటరమణ, రాము, బుచ్చయ్య, లక్ష్మణ్, నరసింహారావు, రమేష్, కృష్ణమూర్తి, రమేష్ ,వీరన్న, జోహార్, బావుసింగ్ ,నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌పై రాజకీయ కుట్ర

- **అసెంబ్లీలో ప్రశ్నిస్తున్నాడనే తప్పుడు కేసులు**
- **ఉడత ఊపులకు భయపడే పార్టీ బిఆర్ఎస్ కాదు**
- **కేసీఆర్ నేర్పిన ఉద్యమ స్ఫూర్తి ప్రతి ఒక్క కార్యకర్త రక్తంలో ఉంటుంది**
- **కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ**





**కొత్తగూడెం, డిసెంబర్20(కెరటం ప్రతినిధి)**

తెలంగాణ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై రాజకీయ కుట్ర జరుగుతోందని, అసెంబ్లీలో కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తున్నాడనే తప్పుడు కేసులు పెట్టి బద్నాం చేయాలని చూస్తున్నారని, ఉడత ఊపులకు భయపడే పార్టీ బిఆర్ఎస్ కాదని, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చూపిన ఉద్యమ స్ఫూర్తి ప్రతి ఒక్క కార్యకర్త రక్తంలో ఉంటుందని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేటీ రామారావుపై, పార్టీపై 'ద్వేషపూరిత ప్రచారం, రాజకీయ కుట్ర జరుగుతోందని ఆరోపించారు. కేసీఆర్ నేర్పిన బాటలో బీఆర్ఎస్ నేతలు రాజీ లేకుండా పోరాడుతున్నారని, సివిల్ సప్లయి స్కాం, మూసీ కుంభకోణం లాంటి రేవంత్ అవినీతి, వైఫల్యాలను బయటపెట్టి ప్రజలకు తెలియజేస నందుకే తప్పుడు కేసులు బనాయిస్తున్నారని అన్నారు. రేవంత్ అవినీతి, అక్రమ కార్యకలాపాలు, వైఫల్యాలను ఎత్తిచూపడం వల్లే కేటీఆర్‌ను తప్పుడు కేసుల్లో ఇరికించి బద్నాం చేయాలని చూస్తున్నారని అన్నారు. గడచిన పదకొండు నెలలుగా రాష్ట్రంలో అస్తవ్యస్తమైన పరిపాలన సాగిందని పేర్కొన్నారు. తప్పుడు కేసులకు పార్టీ భయపడేది లేదని, రాజకీయంగా కేటీఆర్‌ను ఎదుర్కోలేక కుట్రలకు పాల్పడుతున్నారని, సవాళ్లను ఎదుర్కొని ఈ పోరాటంలో ప్రతి ఒక్క బీఆర్ఎస్ కార్యకర్త ఉన్నారని, రేవంత్‌రెడ్డి పన్నాగాలకు బీఆర్ఎస్ నాయకులు భయపడరని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మి, టిబిజికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాపు కృష్ణ పేర్కొన్నారు.



**బజాజ్ చేతక్ షోరూమ్ ప్రారంభోత్సవంలో**

# పాల్గొన్న పల్లపోతు వాసు

**కొత్తగూడెం, డిసెంబర్20(కెరటం ప్రతినిధి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని పాలకేంద్రం వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బజాజ్ చేతక్ షోరూమ్ ప్రారంభోత్సవంలో వాసవి క్లబ్స్ అంతర్జాతీయ సమన్వయకర్త, కొత్తగూడెం వ్యాపారస్తుల సంక్షేమ సంఘము నాయకులు, లయన్ పల్లపోతు శ్రీనివాస్ హాజరయ్యారు. బజాజ్ షోరూం అధినేతకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా స్పీ రోహిత్ రాజు ముందుగా రిబ్బన్ కట్ చేసి షోరూంను ప్రారంభించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి షోరూం యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కోనేరు సత్యనారాయణ(చిన్ని), జేవీఎస్ చౌదరి, సీపీఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా, టిపిసిసి సభ్యులు నాగా సీతారాములు, పెద్దమ్మతల్లి గుడి మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, బజాజ్ షోరూం అధినేత ఆకుల శ్రీనివాస్, కంపెనీ ఏఎస్ఎం ప్రవీణ్, నాయకులు, మిత్రులు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.



# అమీత్ షా దిష్టిబొమ్మకు ఉరి

**కొత్తగూడెం, డిసెంబర్20(కెరటం ప్రతినిధి)**



జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి. సుధాకర్ పిలుపు మేరకు రెండు రోజుల క్రితం పార్లమెంట్‌లో కేంద్రమంత్రి అమిత్ షా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌నీ కించపరుస్తూ చేసిన వ్యాఖ్యలకు నిరసనగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోస్ట్ ఆఫీస్ సెంటర్‌లో గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర అంబేద్కర్ చేతుల మీద నుండి కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను ఉరి తీశారు. ఈ సందర్భంగా మాల మానవుడు జిల్లా అధ్యక్షులు పూల. రవీందర్, ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ స్టూడెంట్ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ కోట.శివ శంకర్, మాల మహానాడు రాష్ట్ర నాయకులు నవతన్ మాట్లాడుతూ.. గత రెండు రోజుల క్రితం పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు ఉచ్చరిస్తూ పదేపదే ఆయన పేరు ఎందుకు కలవరిస్తారు అదే మీరు ఏదైనా దేవుడిని నమ్ముకొని ఆ పేరు స్మరిస్తే మీకు స్వర్గమైన దక్కుతుంది అని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని ఉద్దేశిస్తూ అవమానిస్తూ, కించపరచడం జరిగింది. దీనిని మేమందరము ఖండిస్తున్నామని భవిష్యత్తులో ఇటువంటి పరిణామాలు జరగకూడదంటే కేంద్ర మంత్రి పదవి నుంచి అమిత్ షాని తొలగించాలని లేనిపక్షంలో భవిష్యత్తు కాలంలో పార్లమెంటుని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మహిళా జిల్లా అధ్యక్షురాలు బడికల.పుష్పలత, గంధం.కల్పన, పి.ఎన్.మూర్తి, పగిడిపల్లి.శ్రీకాంత్, సిద్ధూ, ప్రేమ్,మహేష్, అఖిల్ తదితర మాల మహానాడు నాయకులు పాల్గొన్నారు.